పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన : జిల్లా కలెక్టర్ హైమావతి

పిహెచ్‌సిలో హాజరుపట్టిను తనిఖీ చేస్తున్న కలెక్టర్

కొండపాక, ఆగస్టు 6, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పిహెచ్‌సిని జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందించే వైద్యసేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హాజరుపట్టిక, లీవ్ లెటర్లు, ఓపి రిజిస్టర్,ఫార్మసీ రిజిస్టర్ వెరిపై చేశారు.నోటి మాటతో సెలవు మంజూరు చేయవద్దని తప్పని సరిగా లెటర్ పెట్టాలని డాక్టర్ శ్రీధర్‌ను ఆదేశించారు. అలాగే ఆయూష్ డిపార్టుమెంట్ సేవలపై ఆరా తీశారు. మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించడానికి అన్ని పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

సబ్ కలెక్టర్ ఉమా హారతి

నారాయణఖేడ్, ఆగస్టు 6 ప్రభాతవార్త : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణ శివారులోని జుంకల్ శివారులో కస్తూర్బా పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె వసతి గృహమును, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి మెనూప్రకారం భోజనం అందిస్తున్నారా, పాఠ్యాం శాలు బాగా చెబుతున్నారా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె తిరుగుతూ విద్యార్థులతో మాట్లాడారు చిన్నప్పటినుండే విద్యార్థులు మంచి ఉన్నటువంటి విద్యను అలవర్చుకోవాలని ,విలువలతో కూడిన విద్యను అవలంబించాలని ఆమె వారితో చెప్పారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సురేఖ, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

'వార్త'కు స్పందన

పనులే పూర్తి కాలేదు.. ఎలా ప్రారంభించమంటారు...!?

మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త : కోట్లు ఖర్చు పెట్టి హుస్నాబాద్‌లో నిర్మించిన మార్కెట్ కమిటీ నిరుపయోగమేనా అంటూ భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జీ కవ్వ వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం ప్రశ్నించిన నేపథ్యంలో బుదవారం 'వార్త'లో ప్రచురించగా ఈ విషయంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ సముదాయంలో మరుగుదొడ్లతో పాటు ఇంకా కొన్ని పనులు పూర్తి కాలేదని, ఆ పనులు పూర్తైనా పనులు చేసే కాంట్రాక్టర్ ఆ భవనాన్ని నేరుగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీకి ఇవ్వరని, భవనాన్ని జిల్లా మార్కెట్ కమిటీ లేదా కలెక్టర్‌కు సెలండర్ చేస్తే అప్పుడు వారి ద్వార మార్కెట్ కమిటీ స్వాదీనం చేసుకుని భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అయితే ఈ విషయంలో కొంత మంది జరిగే అభివృద్ధిని ఓర్వలేక ఉద్దేశ పూర్వకంగానే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాల ద్వార ప్రజలకు ఎలాంటి లాభం లేదని పనులు పూర్తైన వెంటనే కలెక్టర్, ఉన్నతాధికారుల సమక్షంలో భవనాన్ని త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మాట్లాడుతున్న సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్

జిల్లాలో తోటపల్లి,వర్గల్,గట్లమల్యాల పిహెచ్‌సిలు కొన్ని సబ్‌సెంటర్‌ల భవనాల పూర్తి సౌకర్యాలతో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్ డిఎంఅండ్‌హెచ్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లాలోని పిహెచ్‌సిలు, బస్తీ దవాఖానలు, సీఎచ్‌సి సబ్ సెంటర్‌లలో మేజర్,మైనర్ రిపేర్లు, నిర్మాణంలో ఉన్న భవనాల పనుల పురోగతిపై మెడికల్ ఆఫీసర్లు, పంచాయతీరాజ్,మున్సిపల్ ఇంజనీర్లులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 15వ పైనాన్స్ కమిషన్ నుంచి మంజూరు వచ్చిన నిధులనుంచి పిహెచ్‌సిల మేజర్, మైనర్ రిపేర్లు, ఎలక్ట్రిక్, రూఫ్ లీకేజీ,మరుగుదొడ్ల రిపేర్లు, కాంపౌంట్ వాల్, వాటర్ ప్రాబ్లం ఇతరత్ర మంజూరు పనులకు బడ్జెట్ ప్రకారం వేగంగా పూర్తి చేయాలని ఎఈలను ఆదేశించారు. కాంట్రాక్టర్‌లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేసేలా ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. కాంట్రాక్టర్లు పనులలో అలస్యం చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. పనులు ప్రారంభం కానీ సబ్ సెంటర్లకు భూమి సమస్య ఉంటే ఆయా తహశీల్దార్‌లకు ప్రతిపాదనలు పంపాలన్నారు. సీజనల్, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కేసులు వచ్చిన ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే ఫ్యాగింగ్,స్ప్రేచేయించాలన్నారు. మున్సిపల్ వార్డులలో డ్రైడే సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ ధనరాజ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలంటూ పంచాయతి కార్యాలయం ఎదుట ధర్నా

కొండాపూర్, ఆగస్టు 6(ప్రభాతవార్త): పొజిషన్ కలిగి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని గంగారం పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. పంచాయతీ ఆఫీస్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది.. పంచాయతీ కార్యదర్శిని ఇళ్ల స్థలాల పట్టాలి ఇచ్చి పొజిషన్ చూపెట్టి రెండు సంవత్సరాలైనా ఎందుకు ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడం లేదని నిలదీశారు.పర్మిషన్లు ఇచ్చేంతవరకు ఆందోళన విరమించేది లేదన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ... గంగారం గ్రామంలోని సర్వే నెంబర్ 1,5,243లో గల ప్రభుత్వ భూమిలో పేదలకు 100 మందికి రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు ఇవ్వాలని కోరగా నిరక్ష్యం చేయడంతో ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. ఈ గ్రామంలోని మూడుసార్లు ఇండ్ల స్థలాలు పట్టాలి ఇచ్చి వాటి కాలపరిమితి అయిపోయిందనే సాకుతో పట్టాలని రద్దుచేస్తూ నిరుపేద ప్రజలకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పట్టాలున్న వారందరికీ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏ విధంగా అయితే సర్టిఫికెట్లు అందజేసిందో అదే విధంగా ఆ స్థలాలలో ఇందిరమ్మఇంటి నిర్మాణం కొరకు వెంటనే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోకపోతే పోరాటం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు,ప్రవీణ్, గ్రామస్థాయి నాయకులు సాల్మన్, ప్రశాంత్, గ్రామస్తులు ఆంజనేయులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌరదేవి పీఠాధిపతిని సన్మానించిన టీబేస్ నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త: మహారాష్ట్ర ఎమ్మెల్సీ, పౌరదేవి పీఠాధిపతి బాబుసింగ్ మహారాజ్‌ను టీబేస్ నాయకులు ఘనంగా సన్మానించారు. జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలని టీబేస్ సభ్యులు గోపాల్ నివాసానికివచ్చిన బాబుసింగ్ మహారాజ్‌ను నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలతో సత్కరించగా మహారాజ్ నాయకులకు ఆశీర్వచనాలు అందచేశారు. కార్యక్రమలో టీబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీరామ్‌రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహాన్, డివిజన్ అధ్యక్షులు తుకారాం చౌహాన్, ప్రధాన కార్యదర్శి హన్మంత్ పవార్, డివిజన్ గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, కోశాధికారి దళ్‌సింగ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బానోత్, దేవి సింగ్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జైసింగ్ చైహాన్, నాయకులు గోపాల్ పోలీస్, చందు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎమ్మెల్సీ బాబుసింగ్ మహారాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రీ సర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

అందోలు ఆర్డీవో కార్యాలయంలో భూభారతి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

జోగిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: భూముల రీ సర్వేతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం అందోలు ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసి భూభారతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూముల రీ సర్వేకోసం అందోలు డివిజన్ వట్‌పల్లి మండలం షాహెద్‌నగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్‌లో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రీసర్వే ప్రాజెక్టు తుది నివేదికలా నిలుస్తుందని పేర్కొన్నారు. రీసర్వేకు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయటం, భూ హక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వేలో పూర్తయిన పైలట్‌ప్రాజెక్టు తుది నివేదికను, పహాణీలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు, భూముల రీమార్కులు మినిట్ స్థాయిలో ఆమె సమీక్షించారు. కాగా ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు.

భవిత కేంద్రం సందర్శన...

ఆర్డీవో కార్యాలయంలో ఆకస్మిక తనికీ నిర్వహించిన అనంతరం అందోలులోని భవిత కేంద్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈమేరకు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందులో విద్యార్థులకు అందిస్తున్న వైద్య, విద్య,రవాణా, పునరావాస పరికరాలు వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. విద్యార్థుల హాజరుపట్టికను, ఆహార నాణ్యతను పరిశీలించారు. ఫిజియోథెరపి, స్పీచ్ థెరపి, స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్ట్‌లాంటి సేవలు సమర్థవంతంగా అందించాలని అధికారులకు సూచించారు.

సాండ్ బజార్ సందర్శన

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకోసం అందోలు డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్‌ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక సరఫరా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు తగిన మోతాదులో ఇసుక అందించటంలో ప్రత్యేకదృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట డిమాండ్‌కు అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు ఐనేష్, అందోలు ఆర్డీవో పాండు, అందోలు తహశీల్దారు మధుకర్‌రెడ్డి, ఎంపిడిఓ రాజేష్‌కుమార్, ఐఆర్‌పి అధికారి విజయచారి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్

ప్రొ. జయశంకర్ ఆశయసాధనకు కృషిచేయాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91వ జయంతి పురస్కరించకుని చిత్రపటానికి కలెక్టర్ రాహుల్‌రాజ్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణనే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారన్నారు. మన మధ్య లేనప్పటికీ అందరి విజయాలు చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు.ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు తనవంతు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యునస్ ,బీసీ సంక్షేమ అధికారి జగదీష్ , సహాయ అధికారి, గంగా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, వసతి గృహ సంక్షేమ అధికారులు, బీసీ సంఘం నాయకులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ వసతి గృహంలో ఎసిబి తనిఖీలు

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందడంలేదు

అధ్వాన స్థితిలో హాస్టల్ భనవం, తరగతి గదులు

ఆపరిశుభ్రంగా ఆశ్రమ మరుగుదొడ్లు

సేకరించిన పూర్తి వివరాల నివేదికను పై అధికారులకు అందజేస్తా

-మెదక్ ఏసిబి డిఎస్పీ సుదర్శన్ వెల్లడి

నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గిరిజన ఆశ్రమ వసతి గృహంలో తనిఖీలు చేయడం జరిగిందని మెదక్ డిఎస్పీ సుదర్శన్ అన్నారు. నర్సాపూర్ మండలం మహమ్మదాబాద్ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహంలో ఏసిబి అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ సుదర్శన్ మాట్లాడుతు పరిసరాలు విద్యార్థులు ఉపయోగించే మరగుదొడ్లు పరిశుభ్రంగా లేవన్నారు. పలు రికార్డులు కూడా పూర్తి వివరాలు నమోదు చేయలేదన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఆయన అన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ మొత్తం లేదని, వంట గది ఆపరిశుభ్రంగా ఉందన్నారు. వసతి గృహం ఇంచార్జి వార్డెన్ నుండి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సేకరించిన పూర్తి వివరాలను మొత్తం నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని ఏసిబి డిఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఈ తనిఖీలో ఆయన వెంట సిఐ రమేష్, వెంకటేశ్వర్లు, తూనికలు కోలతల శాఖ ఫుడ్ ఇన్స్‌పెక్టర్, సిబ్బంది తదితరలు ఉన్నారు.

మహమ్మదాబాద్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఏసిబి అధికారులు

ఆకుపచ్చ తెలంగాణనే అందరి కర్తవ్యం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు, ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దడమే మనందరి కర్తవ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం నర్సాపూర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహించి ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ రహిత ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దాడం కోసం ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు పోతుందని నర్సాపూర్ ప్రభుత్వ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 1000 మొక్కలు నాటడం జరిగిందని ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి వాటి పరిరక్షణకు వారే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విద్యార్థి దశ నుండే మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలు అవే మానవాళి మనుగడకు జీవనాధారాలుగా ఉంటాయని చెప్పారు. నాటిన మొక్కలను సంరక్షించి మనవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణగా అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని అన్నారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడిందని అన్నారు.

100'% ఉత్తీర్ణత సాధించేందుకు లక్ష్యంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత విద్యావంతులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి నాణ్యమైన మెనూ అందించడంలో రాజీపడేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, సంబంధిత ప్రిన్సిపాల్ శేషాచారి, ఉపాధ్యాయులు తదితరలు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలి

సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

హత్నూర ఆగస్టు 6, ప్రభాతవార్త : తప్పులు లేని ఓటర్ల జాబితాను సకాలంలో తయారు చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అన్నారు. బుధవారం హత్నూర మండల పరిషత్ కార్యాలయంను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఓటరు లిస్టు తయారు విధానాన్ని ఆయన పరిశీలించారు. కొన్ని గ్రామపంచాయతీ ఓటర్ లిస్టులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ కు, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఓటర్ లిస్టులో పొరపాట్లకు తావు ఇవ్వకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ యూసుఫ్. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

లక్ష పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు, వేద విద్యార్థులు(ఇన్‌సెట్‌లో అమ్మవారు)

విద్యాధరిలో వైభవంగా మూలా నక్షత్ర విశేష పూజలు

వర్గల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో బుధవారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన, చండీ హోమం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో మూల మహోత్సవానికి అంకురార్పణ చేశారు. కాగా తులసి, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి చేసిన విశేష అలంకరణ ఆకర్షణీయంగా నిలిచింది. మూల నక్షత్రం పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు.

పాము కాటుకు రెండేళ్ల బాలుడు మృతి

నాగల్‌గిద్ద, ఆగస్టు 6, ప్రభాతవార్త: పాముకాటుకు రెండేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేఖ తండాలో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... తండాకు చెందిన లక్ష్మి బాయి, వెంకట్ దంపతుల కుమారుడు రోహిత్(2) ఇంట్లో ఆడుకుంటుండగా పాముకాటుకు గురయ్యాడన్నారు. ప్రమాదాన్ని గమనించి కుటుంబ సభ్యులు నారాయాణఖేడ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో రోహిత్ మృతి చెందాడన్నారు. చిన్నారి రోహిత్ అకాల మృతితో తండాలో విషాయ చాయలు అలుముకున్నాయి.

కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి

మనూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త: కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి చెందన సంఘటన మండలపరిధిలోని రాయిపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన ఉస్మాన్‌మియాకు చెందన ఎద్దు(1లక్ష రూపాయల విలువగలది)ను నిత్యం మాదిరిగానే మేత మేసేందుకు వదిలేశాడు. పంట పొలాల వద్ద ఉన్న కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మేత మేస్తూ అటుగా వచ్చిన ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకడంతో కరెంట్ షాక్‌కు గుర అక్కడికిఅక్కడే మృత్యువాత పడింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయాలని పలు మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోలేదని గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ శివారులో మరో ట్రాన్స్‌ఫార్మర్ సైతం ఇలాగే కంచె లేకుండా ఉందని, విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద కంచెను ఏర్పాటు చేయాలని రైతులు వినతి చేస్తున్నారు. ఆర్థికంగా నష్టపోయిన తనను అధికారులు ఆదుకోవాలని బాధిత రైతు ఉస్మాన్‌మియా వినతి చేశారు.

భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

పెద్దశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త : నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి పడి యజమాని మృతి చెందిన సంఘటన పెద్దశంకరంపేటలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెద్దశంకరంపేటకు చెందిన ఎండీ.జావిద్(40) ఇంటి నిర్మాణ పనులను పర్యవేక్షి స్తున్నాడు. భవనంపై సామాగ్రిని చేరవేసే క్రేన్ను జావిద్, భవన నిర్మాణ కార్మికుడు పాపన్నపేట మండలం చీకోడ్కు చెందిన శంకర్తో కలిసి సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు భవనం పైనుండి ఇద్దరు కిందపడిపోయారు. దీంతో జావీద్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా, శంకర్‌కు తీవ్రగాయాలు కాగా అతడిని సంగారెడ్డిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎండు గంజాయి స్వాధీనం

మునిపల్లి, ఆగస్టు 6(ప్రభాతవార్త) : అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు డిటిఎఫ్ ఎస్సై హనుమంతు తెలిపారు.ఇస్నాపూర్‌కు చెందిన విరేష్,సాయికుమార్‌రెడ్డి, రాహుల్‌లు బీదర్ నుంచి హైదరాబాదుకు కారులో గంజాయి తరలిస్తుండగా మునిపల్లి మండలం కంకోల్‌టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీలో బాగంగా పట్టుబడ్డారాన్నారు.వీరి వద్ద నుంచి 1కిలో 145నరటాములు ఎండు గంజాయి ,ఒక కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని విచారణ నిమిత్తం సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్టు ఆయన తెలిపారు.ఈ దాడిలో కానిస్టేబుల్స్ అంజిరెడ్డి, అరుణజ్యోతి, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

-సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

రాయపోల్‌లో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టరనహైమావతి

రాయపోల్ ఆగస్టు 6 ప్రభాతవార్త : అధికారులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. బుధవారం రాయపోల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్, విసిట్ రిజిస్టర్‌లను ఆమె పరిశీలించారు. ల్యాబ్ సిబ

జయశంకర్ జయంతి వేడుకలు

టేక్మాల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:

టేక్మాల్ చౌరస్తాలో తెలంగాణ తొలి దశ ఉద్యనేత, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ శ్రేణులు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరప్ప, మాజీ ఎంపిటిసి సిద్దయ్య, పాపయ్య, భాస్కర్, మజర్, సురేష్, సుధాకర్, సాయిలు,యాదయ్య, కళాశాల విద్యార్థు లతోపాటు తదితరులు ఉన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు

దుబ్బాక, ఆగష్టు 6, ప్రభాతవార్త :యూరియ కోసం రైతులు గత మూడు రోజులుగా పడిగాపు కాస్తున్న రైతన్నకు యూరియ అందడంలో జ్యాపం జరుగుతుంది. దేశానికి అన్నం పెట్టే రైతులకు యూరియని అందించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలం అయ్యింది అనడానికి నిదర్శనమే యూరియ కోరత. వర్ష కాలంలో రైతులు అధిక మొత్తంలో వరి సాగు, అలాగే మొక్క జోన్న, పత్తి సాగు కోసం యూరియ అధికంగా అవసరం ఉండగా తగినంతగా యూరియ రైతులకు అందుబాటులో లేక పోయింది. దుబ్బాక మండల పరిధిలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట బుధవారం రైతులు యూరియ కోసం ఉదయం నుండి

రాత్రి వరకు బారులు తీరారు. అలాగే సహకార సంఘల కార్యాలయ ముందు, రైతు ఆగ్రోస్ సెంటర్ల మందు రైతులు యూరియ కోసం పడిగాపుల కాస్తున్నారు. ప్రతి రోజు కేవలం 556 బస్తాల యూరియ

మాత్రమే దుబ్బాకకు దిగుమతి అవుతుంది కాని ఇట్టి యూరియ రైతులకు సరిపోవడం లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. మరో రెండు మూడు రోజుల పాటు యూరియ సరపర ఉండదేమోనని రైతులలో

అనుమానం వ్యక్తమౌతుంది. రైతులకు యూరియ అందించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమైయ్యారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుల పర్యటన

జోగిపేట,ఆగస్టు 6, ప్రభాతవార్త: మండల పరిధలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదరిశవర్గ సభ్యులు జి.సాయిలు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువలు సరిగా లేవని, ఉన్న కాలువలు పూర్తిగా మురికితో నిండిపోయి ఉన్నాయని, అలాగే గడ్డిపొదలు బాగా పెరిగి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. వీధిలైట్లు పెట్టక మూడు నెలలు అవుతుందని తెలిపారు. వీటన్నింటిని పరిష్కరించాలని గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కాగా గ్రామ కార్యదర్శి వారం రోజుల్లో ఈ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వటంలో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో అందోలు డివిజన్ నాయకులు విద్యాసాగర్, చౌటకూరు నాయకులు నాగభూషణం, వెంకటేశం, నరెందర్‌రెడ్డి, పెంటయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గద్దర్ వర్ధంతి

జోగిపేట,ఆగస్టు 6, ప్రభాతవార్త: ప్రజా యుద్ధనౌక, విప్లవకవి గద్దర్ రెండవ వర్ధంతిని బుధవారంనాడు జోగిపేటలో ఘణంగా నిర్వహించారు. మండలానికి చెందిన పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో జోగిపేటలోని జోగినాథ్ చౌరస్తాలో ఈ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు యువజనసంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో గద్దర్ పాత్రను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర చాలా కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో అందోలు మల్లేశం, బహుజన ప్రసాద్, దాసరి దుర్గయ్య, తాలుక లక్ష్మన్, పద్మారావు, యువజన సంఘాల నాయకులు మిద్దెల శ్రీధర్‌రెడ్డి, ఆర్టీసి మల్లేశం, పరిపూర్ణ, గంట గోపాల్, అనిల్‌కుమార్, లింగం,లక్ష్మన్, సంజీవులు పాల్గొన్నారు.

మహా ధర్నా విజయవంతం చేయండి

చిన్నశంకరంపేట,ఆగస్టు 6,ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు విమర్శించారు. బుధవారం చిన్నశంకరంపేటలో స్థానిక పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అసంపూర్తిగా చేసిన రుణమాఫీ, సన్నాలకు బోనస్ ఎగవేత తదితర అంశాలపై నిరసనగా మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లోని దర్నా చౌక్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు ప్రతి ఒక్క కార్యకర్త, రైతులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు పాల్గొన్నారు.

పతి ఒక్కరు బీమా చేయించుకోవాలి

ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ మోహన్

చిన్నశంకరంపేట,ఆగస్టు 6,ప్రభాతవార్త:ప్రతి ఒక్కరు భీమా చేయించుకోవాలని ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ మోహన్, చందు అన్నారు. బుధవారం నాడు మండల పరిధి గవ్వలపల్లిలో ఖాతాదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపోందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంజేబివై కింద సంవత్సరానికి రూ.20, పీఎంఎస్‌బీవై కింద 436 రుపాయలను చేల్లిస్తే పెన్షన్‌లు, లబ్దిదారుడు మరణిస్తే 2 లక్షల వరకు ఇన్సురెన్స్‌లు వంటివి లభిస్తాయని తెలిపారు. దినిలో భాగంగా ఈ కేవైసి, సైబర్ క్రైమ్స్ వంటి అంశాల పట్ల అవగాహన కల్పించారు. బ్యాంకు సిబ్బంది వ్యక్తిగత సమాచారం కోసం ఫోన్ చేయరని ఈ విషయం పై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఐ కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సిసి కెమెరాలే మేలు

గజ్వేల్ టౌన్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

గ్రామాల్లో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు దోహదం చేస్తాయని గజ్వేల్ ఏసిపి నరసింహులు తెలిపారు. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్తమాసాన్‌పల్లి గ్రామంలో శాంతం శ్రీకాంత్ సహకారంతో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను బుధవారం బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి నరసింహులు మాట్లాడుతూ సిసి కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడంలేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సిసి కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని తెలిపారు. రాత్రింబవళ్లు ప్రజలకు రక్షణగా సిసి కెమెరాలు నిలుస్తాయని అన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని సూచించారు. అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన శ్రీకాంత్‌ను ఏసిపి నరసింహులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విమర్శలకు బిఆర్ఎస్ భయపడేది లేదు

పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు చంద్రయ్య, మల్లిఖార్జున్‌రెడ్డి

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు6, ప్రభాతవార్త:

కాళేశ్వరం ప్రాజెక్టును చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక పోతుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లిఖార్జునరెడ్డిలు అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటాల ద్వార సాదించిన రాష్ట్రంలో రైతుల కష్టాలు చూసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార లక్షల ఎకరాలకు నీరు అందుతుందని, ఇదే ప్రాజెక్టు అద్భుతమైన ప్రాజెక్టు అని దేశాలు చెబుతుంటే కెసిఆర్‌కు వస్తున్న పేరును జీరి ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ విమర్శలకు బిఆర్ఎస్ పార్టీ బయపడే ప్రస్తే లేదని స్పష్టం చేశారు. ఇక హుస్నాబాద్ ప్రాంతానికి సంబందించిన గౌరవెల్లి ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలోనే 98శాతం పనులు పూర్తై ట్రయల్‌రన్ కూడా పూర్తి చేయగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు పూర్తి చేయడం లేదో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే వెంటనే

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

ప్రాజెక్టును పూర్తి చేసి అందులో నీళ్లు నింపాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్, నాయకులు రాజిరెడ్డి, వెంకటస్వామి, సంపత్, సదానందం, శ్యాంసుందర్, వికాస్‌యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి

..నారాయణఖేడ్ బిజెపి నాయకులు డిమాండ్

నారాయణఖేడ్, ఆగస్టు6 ప్రభాతవార్త ః నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని నారాయణఖేడ్ బిజెపి నాయకులు బుధవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కు కలిసివినతి పత్రము ఇచ్చారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పేద మధ్య తరగతి విద్యార్థులు మంచి నాణ్యమైన విద్య లభిస్తుందని నమ్మకంతో గురుకులాలో చేరుతున్నారు. గురుకులాలను నిర్వహిస్తున్న అధికారులు మాత్రం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం లేదని, సమయ పాలన పాటించడం లేదనన్నారు. నారాయణఖేడ్ బిసి వెల్ఫేర్ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది. ఈ మధ్యలో మొర్గి మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడం వలన విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడం జరిగింది. అని అలాగే నారాయణఖేడ్ నియోజకవర్గం యోజకవర్గం లోని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రవేశపెట్టిన పీఎం శ్రీ పథకం యొక్క నిధులు కూడా దుర్వినియోగం జరుగుతున్నాయని తమరు దృష్టి సారించలని, అదే విధముగా హాస్టళ్ల అవకతవకపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మూడ ప్రశాంత్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ దశరథ్ అంబదాస్ పాల్గొన్నారు.

సానీక్ష ఫౌండేషన్ చేయూత

చిన్నశంకరంపేట,ఆగస్టు 6,ప్రభాతవార్త:

మండల పరిధి ఖాజాపూర్ తండాకు చెందిన రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తన కుడి కాలును పూర్తిగా కోల్పోయాడు. సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ శివ, భాగ్యనగరానికి చెందిన భార్గవ్ ఆర్యన్, శ్రీలక్ష్మీ సహకారంతో రమేష్‌కు వీల్ చెర్‌ను అందించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని డా,, శివ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచి తారా చంద్, కానిస్టేబుల్ రవిచరణ్, రమేష్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు

హవేళీఘనపూర్,ఆగస్టు 6,ప్రభాతవార్త: అయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని ఆయిల్ పామ్ జిల్లా డిప్యూటీ మేనేజర్ జాన్సన్ అన్నారు. బుధవారం హవేళీఘనపూర్‌లో మండలం లోని ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి సిద్ధంగా ఉన్న రైతులని క్షేత్ర సందర్శన కోసం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగు చేసిన రైతు నాగేందర్ వ్యవసాయ క్షేత్రం లివ్ పామ్,ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో తీసుకెళ్లారు. రైతు నాగేందర్ గారు ఆయిల్ పామ్ పంట సాగు చేస్తే వచ్చే లాభాలు మరియు అధిక ఆదాయం పొందవచ్చని, మొక్కలు నాటిన 4 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రశాంత్, ఆయిల్ పామ్ జిల్లా డిప్యూటీ మేనేజర్ జాన్సన్, ఫీల్డ్ ఆఫీసర్ ఐజాక్ మరియు మండల రైతులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని బిజెపి వినతి

టేక్మాల్ ఆగస్టు 6 ప్రభాతవార్త:టేక్మాల్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనే దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ బిజెపి నాయకులు, కార్యకర్తలు బుధవారం టేక్మాల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం, బిజెపి నాయకులు జాయింట్ కలెక్టర్ నాగేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టేక్మాల్ మండలంలో ఉన్నత విద్య కోసం సరైన వసతులు లేకపోవడంతో, ఇక్కడి విద్యార్థులు ముఖ్యంగా బాలికలు, సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి ఆర్థికంగా, మరేన్నో ఇబ్బందులను కలిగిస్తోందని, చాలామంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు.

టేక్మాల్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దిరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపెట్ రాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు నవీన్, ఉపాధ్యాక్షులు వినోద్ కుమార్, జనరల్ సెక్రటరీ సేనాపతి, సెక్రటరీ బాలరాజ్ గౌడ్, మండల నాయకులు అశోక్, వడ్డె రాములు, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు మంగలి వెంకట్, బూత్ అధ్యక్షులుశ్రీకాంత్,లింగం,వీరేశం, సురేందర్, నాగరాజు, లక్ష్మీనారాయణ, నరేందర్‌రెడ్డి, రమేష్, శ్రీకాంత్, సుదర్శన్, వండరి, కొమురయ్య,సామెల్,రాజులున్నారు.

అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

పటాన్‌చెరు,ఆగస్టు 6,ప్రభాతవార్త:

నియోజకవర్గంలో అవసరాలకు అనుగుణంగా శరవేగంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు మండలం లక్డారంలో రూ.3 కోట్ల 72 లక్షల 66వేల వ్యయంతో చేపట్టనున్న 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్ చెరు నియోజకవర్గ ప్రాంతంలో నూతన కాలనీలు, పరిశ్రమలు రావడంతో ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. వాటికి అనుగుణంగా నూతన సబ్ స్టేషన్ లను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించుకొని, నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఎక్కడ కూడా లో వోల్టేజ్ సమస్యలు రాకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ ను మూడు నెలల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు లో వోల్టేజ్ సమస్యలు లేకుండా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. మన ప్రాంతంలో ఉన్న అన్ని కాలనీలకు డ్రైనేజీ, కరెంటు, రోడ్లు, వాటర్ లతోపాటు అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు. మినీ ఇండియాగా ఉన్న పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎంపీడీవో యాదగిరి, రుద్రారం పిఏసిఎస్ చైర్మన్ పాండు, విద్యుత్ శాఖ డీఈ లక్ష్మణ్, ఏడి తులసీరామ్, ఇస్నాపూర్ ఏఈ వీరాంజనేయులు, నాయకులు దశరథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

7న ధర్నాను విజయవంతం చేయండి

-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు

అల్లాదుర్గం, ఆగస్టు 6, ప్రభాతవార్త: ఈ నెల 7వ తారీఖున మెదక్ పట్టణంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షులుపి నర్సింలు సూచించారు. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీ హామీలను అమలు చేయనందుకు, కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు నివేదిక చేయించుకుని ప్రతిపక్ష నాయకులపై కక్షతో కేసులున పెట్టినందుకు నిరసనగా 7న మెదక్‌లో జరిగే ధర్నాకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని ధర్నాను జయవంతం చేయాలని నర్సింలు మండల ప్రజలకు సూచించారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

న్యాల్‌కల్,ఆగస్టు6, ప్రభాతవార్త: సైబర్‌నేరాల పట్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ దోమ సుజిత్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దోమ సుజిత్ మాట్లాడుతూ వ్యాపారాలలో పెట్టుబడి మోసాలు, పార్ట్‌టైం జాబ్ స్కామ్, ఐడెంటిటీ థెఫ్ట్-అక్రమ క్రెడిట్‌కార్డ్ వాడకం, లోన్ మోసాలు, నకిలీ లోన్ యాప్‌లు,ప్రకటనమోసాలు,ఆన్‌లైన్‌లో వస్తువులు, సవలు అందుకోవడం,ఆన్‌లైన్ భద్రత చట్కాలు, డిజిటల్ ప్రపంచంలో మీరే మీ రక్షకులు అనే అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్‌నేరాలకు గురికాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్‌నేరాలకు విద్యావంతులేఅధికంగా గురవుతున్నారని, మల్లీ లెవెల్ మార్కెటింగ్,ఇన్వెస్ట్మంట్ ఫ్రాడ్స్‌లాంటి ఆన్‌లైన్ మోసాలకు గురువుతున్నారని, అందుకు వాటిపై అవగాహన పొంది ఉండాలన్నారు. పోలీసు అధికారి ఎంక్వైరి పేరుతో నేరుగావాట్స్‌ఆప్‌వీడియోకాల్‌చేయర ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. అనుమానిత నెంబర్ నుంచి ఫోన్‌కాల్స్ వస్తే వెంటనే పోలీసు ఠాణాకు సమాచారం ఇవ్వాలని, ఎన్‌సిఆర్‌బి పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల బాధ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు

సత్ప్రవర్తనతో సజ్జనుడిగా మెలగాలి

న్యాల్‌కల్, ఆగస్టు 6, ప్రభాతవార్త: రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో సజ్జనుడిగా మెలగాని జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్‌లు అన్నారు. బుధవారం హద్నూర్‌లోని పోలీసు ఠాణాలో రానున్న వినాయక చవితిని పురష్కరించుకుని రౌడీ షీటర్లకు, అనుమానితులను ఠాణాకు రప్పించి కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లపై పోలీసుల నిఘా ఉంటుందని, అందుకు నేరాలకు పాల్పడవద్దన్నారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహనతో ఉండాలి

-విద్యార్థులతో డిఎస్‌పి వేణుగోపాల్‌రెడ్డి

జహీరాబాద్, ఆగస్టు6,ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పొంది ఉండాలని డిఎస్‌పి ఎన్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో సైబర్ జాగృకత్ దివస్‌ను పురష్కరించుకుని కళాశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్పంగా డిఎస్‌పి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాపారాలలో పెట్టుబడి మోసాలు, పార్ట్‌టైం జాబ్ స్కామ్, ఐడెంటిటీ థెఫ్ట్-అక్రమ క్రెడిట్‌కార్డ్ వాడకం, లోన్ మోసాలు, నకిలీ లోన్ యాప్‌లు, ప్రకటన మోసాలు, ఆన్‌లైన్‌లో వస్తువులు, సవలు అందుకోవడం,ఆన్‌లైన్ భద్రత చట్కాలు, డిజిటల్ ప్రపంచంలో మీరే మీ రక్షకులు అనే అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్‌నేరాలకు గురికాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరంఉందన్నారు.సైబర్‌నేరాలకు విద్యావంతులే అధికంగా గురవుతున్నారని, మల్లీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మంట్ ఫ్రాడ్స్ లాంటి ఆన్‌లైన్ మోసాలకు గురువుతున్నారని, అందుకు వాటిపై అవగాహన పొంది ఉండాలన్నారు. పోలీసు అధికారి ఎంక్వైరి పేరుతో నేరుగా వాట్స్‌ఆప్ వీడియో కాల్ చేయరని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు.

అనుమానిత నెంబర్ నుంచి ఫోన్‌కాల్స్ వస్తే వెంటనే పోలీసు ఠాణాకు సమాచారం ఇవ్వాలని, ఎన్‌సిఆర్‌బి పోర్టల్ నందుకాంప్లయింట్ నమోదు చేయాలన్నారు. కళాశాలలో విద్యను అందుకుంటున్న 6వందలమంది విద్యార్థులకు క్విజ్,రాత పరీక్షలు నిర్వహించగా ఉత్తమ ప్రతిభ చాటిన కెవెంకటేష్, ఎం నాగేశ్వరి, నవ్యశ్రీలకు ప్రశంసా పత్రాలు, షీల్డులను అందచేసి అభినందించారు. కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ, చిరాగ్‌పల్లి పోలీసు ఠాణాల ఎస్ఐలు వినయ్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ హరికుమార్, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు6, ప్రభాతవార్త : ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలోని గాజుల రామారంలో నిర్వహించబోయే సిపిఐ పార్టీ నాలుగవ మహా సభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం రోజున మండల కేంద్రంలో తమ పార్టీ శ్రేణులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. దేశంలో 100 ఏండ్లు నిండిన చరిత్ర గల పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. నాడు దేశ స్వతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటాలు చేయడం మొదలు నేడు సమ సమాజ నిర్మాణం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, నాయకులు కుమారస్వామి, జనగాం రాజ్‌కుమార్, పద్మ, సుదర్శన్‌చారి, మల్లారెడ్డి, అక్బర్, భాస్కర్ రజిత, బాగ్యలక్ష్మితో పాటు ఉన్నారు.

నాయకుల ఫైరవీలతోనే ఇందిరమ్మ ఇళ్లున

బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ రవిందర్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు6, ప్రభాతవార్త : నియోజకవర్గంలోని ఏడు మండలాలలో కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఆరోపి ంచారు. బుదవారం రోజున నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన అంతడుపుల శ్రీనివాస్‌కు ఇందిరమ్మ ఇల్లుకు అన్ని అర్హతలు ఉన్నా తనకు కాకుండా అనర్హులకు గ్రామంలో ఇండ్లు ఇచ్చారని, రెండవ విడతలో అయినా ఇల్లు వస్తుందని ఆశపడితే రెండవ లిస్టులో కూడా పేరు పెట్టక పోవడంతో చిగురుమామిడిలో పెట్రోల్ తాగి ఆత్మహత్య యత్నం చేసుకోగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా రవిందర్ మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ముగుపులు చెల్లిస్తే తప్ప ఇండ్లు మంజూరు చేయడం లేరని ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణ జరిపించి అర్హులకే ఇండ్లు వచ్చే విధంగా చూసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎనగందుల శంకర్, హనుమంత్, వేల

ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

బిసి బిల్లును సాధిస్తాం : ఇమామ్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త : ఏ రాష్ట్రంలో చేయని విధంగా బీసీ కులగణన చేసి బీసీ బిల్లును వెంటనే అమోదించాలని సిఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి బిల్లు పంపించారని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును అమోదించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సర్కారు ఢిల్లీలో చేపట్టిన బీసీ ధర్నాను విజయవంతం చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు వివేక్‌వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా ఢిల్లీకి తరలివెళ్లారు.ఈ సందర్భంగా అత్తు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిల్లును అమోదించకుండా కాలయాపన చేస్తుందని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాధించి తీరుతామన్నారు. బిసిల అభ్యున్నతికి కట్టుబడి వెంటనే కేంద్ర సర్కారు బిల్లును అమోదించాలన్నారు.బిసి బిల్లు అమోదం కోసం పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున ఖర్గేలు పోరాటం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర సర్కారు వెంటనే స్పందించి పార్లమెంటులో బిసి బిల్లుకు అమోదం తెలుపాలన్నారు. ఢిల్లీకి తరలివెళ్లిన వారిలో గయాజుద్దీన్, హర్షద్, అలకుంట మహేందర్, మల్లేశం, రఘు,గోవర్ధన్‌రాజు తదితరులు ఉన్నారు.

సోలిపేట సతీష్‌రెడ్డికి సన్మానం

సోలీపేట సతీష్‌రెడ్డిని సన్మానించిన బక్కి వెంకటయ్య

దుబ్బాక, ఆగష్టు 6, ప్రభాతవార్త : హైదరాబాద్‌లో ఆఫిస్‌లో మొదటి సారిగా తెలంగాణ ఉద్యమ నేత దివంగత నేత స్వర్గీయ దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కుమారుడు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి వచ్చిన సందర్భంగా వారిని ఆహ్వానించి ఘనంగా సత్కరించిన ఎస్సీ. ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, యాదవ్, నాయక్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ అంతా బిఆర్‌ఎస్‌దే : మాజీ ఎమ్మెల్యే

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త : రాష్ట్రంలో భవిష్యత్ అంతా బిఆర్‌ఎస్ పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండల భారతీయ రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ శ్రేణుల విరామం ఇక అయిపోయిందని, భవిష్యత్ అంతా విజయాలే సాధించబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇన్ని నెలలు విరామం తీసుకున్న బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఇక విరామం మాని ప్రభుత్వ వ్యతిరేక విధారాలపై పోరాటాలు నిర్వహించడంతో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎక్కడికక్కడ నిలయదీయాలన్నారు. ప్రభుత్వ అసమర్థతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పని చేసుకుంటూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులులతో పాటు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

ప్రాససింగ్ యంత్రాల ప్రదర్శనను పరిశీలిస్తున్న నాయకులు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా గ్ర ంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో తేజస్ ఆహార ప్రొసెసింగ్ యంత్రాల ప్రదర్శనను వారు ప్రత్యేకంగా పరిశీలించారు. రెండు రోజులుగా హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ద్వార మహిళలకు సంఘాల ద్వార ఆహార ప్రాసెసింగ్ యంత్రాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యంత్రాలను కొనుగోలు చేసే మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1లక్ష నుండి 30 లక్షల వరకు లోన్లు ఇస్తూ అందులో 35శాతం వరకు సబ్సిడి అందిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ఆహార పదార్థాల రెడిమెడ్ సామాగ్రినే ప్రజలు ఇష్టపడుతున్నారని ఈ మిషన్లు ఆహార పదార్థాల తయారీకి, వ్యాపారానికి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఈ యంత్రాలను వినియోగిస్తే లాభ సాటిగా ఉంటుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసక్తి గల మహిళలు మంత్రి పిఎ మల్లేశంను కలిస్తే దీనికి సంబందించిన పూర్తి వివరాలను తెలియజేస్తారన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివి అనుకున్నది సాధించాలి

రాయపోల్ ఆగస్టు6ప్రభాతవార్త : విద్యార్థులు ఇష్టపడి చదివి అనుకున్న గోల్‌ను సాధించాలని ఎస్ఐ మానస విద్యార్థులకు సూచించారు.బుధవారం రాయపోల్ మండలం రామారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు,ఈవిటీజింగ్,గుడ్ టచ్,బాడ్ టచ్,సైబర్ నేరాలు,సోషల్ మీడియాల వల్ల కలిగే నష్టాల గురించి అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు సోషల్ మీడియాను అవసరం ఉన్నంత వరకు మాత్రమే వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి ఒక విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పరచుకొని క్రమ శిక్షణతో ముందుకు వెళ్లాలని అన్నారు.ఎవరైనా మహిళలను,చిన్న పిల్లలను హేళన చేసిన అసభ్యంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షిటీమ్ నెంబర్ 8712667434కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జయశంకర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పాటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రొ. జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్పవ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా వెనకబడిన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో అమె పాల్గొని జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, ఎవో అబ్దుల్ రెహమాన్‌లతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి జయశంకర్ అన్నారు. తెలంగాణ మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి ఎప్పటికి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి జయదేవ్ ఆర్యా, సీపీఓ దశరథం, ఐఅండ్‌పిఆర్‌డివైఈఈ భూపాల్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి పాల్గొన్నారు.

టి.నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..
ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పుంస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలలో గల ఆయన విగ్రహానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చివరి క్షణం వరకు తెలంగాణ కోసమే పోరాడడని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణ మూర్తి, శశిధర్, సుమన్, శ్రీకాంత్, రామ్మోహన్, విజయభాస్కర్, సామల సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో తహశీల్దార్ కార్యాలయంలో...
దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), ఆగస్టు 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సదా చిరస్మరణీయుడని అక్బరుపేట భూంపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ సంతోష్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పటాన్‌చెరులో...
పటాన్‌చెరు, ఆగస్టు 6,ప్రభాతవార్త:
తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు లోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర ఎంతో కీలకమైందని కొనియా డారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నర్సారెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడం సిగ్గుచేటు

గజ్వేల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త): గజ్వేల్‌లో గ్రూపు రాజకీయాలను మైనంపల్లి అనుచరులు ప్రోత్సహిస్తున్నారని, దళితుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న తూంకుంట నర్సారెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం సిగ్గుచేటని దళిత సంఘాల నాయకులు, మాజీ ఎంపిపి మోహన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివులు, మన్నె అరుణ్‌కుమార్, తూప్రాన్ వెంకటస్వామి, కొత్తూరు వీరేశం, లకుడారం ఆండాలమ్మ, తూప్రాన్ అనిల్, కొడకండ్ల నర్సింలు, సొక్కం సురేష్, పెర్క నాగరాజు, దయ్యాల యాదగిరిలు ఆరోపించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో దళిత సంఘాల నాయకులు ఇందిరా పార్కు చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం గజ్వేల్‌లో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ప్రొటోకాల్ లేని కొండపాకకు చెందిన కొమ్ము విజయ్‌కుమార్ వేదికపైకి వెళ్లి గొడవ సృష్టించాడని, ఆయనపై కేసు నమోదు చేయాల్సిన పోలీసులు అందుకు విరుద్ధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డిపై, అతని అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్‌లో సిద్దిపేట జిల్లాకు సంబంధంలేని వ్యక్తులు గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని, దళితులను ప్రోత్సహిస్తూ నర్సారెడ్డిపై అక్రమంగా అట్రాసిటీ కేసు నమోదు చేయించారన్నారు. దళితుల సంక్షేమం కోసమే నర్సారెడ్డి పనిచేస్తున్నారని, వంటిమామిడి ఏఎంసి చైర్మన్‌తో పాటు పలు నామినేటెడ్ పోస్టులలో దళితులకు సముచిత స్థానం కల్పించినట్లు తెలిపారు. హనుమంతరావుకు, ప్రతాప్‌రెడ్డిలకు అమ్ముడుపోయిన కొందరు దళిత సంఘాల నాయకులు తూంకుంట నర్సారెడ్డిని లక్ష్యంగా విమర్శిస్తూ ప్రకటనలు ఇవ్వడం మన ఎదుగుదలను మనమే అడ్డుకున్నట్లు అవుతుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలని హితవు పలికారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కొమ్ము విజయ్‌కుమార్ అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో చేర్చి వారికి పావుగా వాడుకున్నట్లు ఎద్దేవ చేశారు. ముఖ్యంగా నర్సారెడ్డిపై వ్యతిగత కక్షలతో దళిత వ్యతిరేకి అని ముద్ర వేయడం సరైందికాదన్నారు. దళిత సంఘాలలో కొందరు పెయిడ్ ఆర్టిస్టులుగా మారి డబ్బులకు అమ్ముడుపోయి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, స్వప్రయోజనాల కోసం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఒత్తిడితో నర్సారెడ్డిపై అక్రమంగా కేసును బనాయించడం సరైందికాదని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును విరమించుకోని పక్షంలో పెద్దఎత్తున దళిత సంఘాల ఆధ్వర్యంలో మరోసారి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్కారం యాదగిరి, కొడకండ్ల బాలు, మహేందర్, శ్రీనివాస్, నాచారం డైరెక్టర్ వెంకటేష్, కొమ్ము మల్లికార్జున్, రత్నాకర్, బాబు, గణేష్, సురేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

నదాశివపేట, ఆగస్టు 6(ప్రభాతవార్త): బుధవారం నదాశివపేట పట్టణంలోని 19,25వార్డులలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఖాళీ స్థలం ఉన్న ప్రతి అర్హత గల కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కాపీ ఇవ్వడంతో పాటు భూమి పూజ కార్యక్రమం కూడా చేయడం జరిగింది మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారి టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రతి వార్డులో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేద ప్రజలకు అండదండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఇంటింటికి అందేలా చూడాలని కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రస్తుత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ తాజా మాజీ కౌన్సిలర్ పొట్లూరి నాగరాజు గౌడ్ లక్ష్మీ ప్రసన్నశంకర్ గౌడ్ గుండు రవి వార్డు ఇంచార్జ్ మచ్చారి తుకారం వార్డ్ ఆఫీసర్లు మధుసూదన్ హేమలత నీరజ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చేస్తాం : శివప్ప

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో అమోదించాలనికోరుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో బుధవారం నిర్వహించిన ధర్నాలో సిద్దిపేటకు చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరుకుల శివప్ప ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో శాసనసభలో ప్రవేశపెట్టి అమోదించడం జరిగిందన్నారు. కేంద్రానికి పంపిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమోదముద్ర వేయాలన్నారు.

మత్తుపదార్థాలకు అలవాటుపడి

భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు : ఎఎస్ఐ

జగదేవ్‌పూర్, ఆగస్టు 6 (ప్రభాతవార్త): మత్తు పదార్థాలకు బానిసలై విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఏఎస్ఐ రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలపై, డ్రగ్స్, మత్తు పదార్థాలు తీసుకుంటే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, అపరిచిత వ్యక్తులతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే షీటీమ్స్ సహాయం పొందాలన్నారు. సోషల్ మీడియాకు విద్యార్థులు ఎంత దూరంగా ఉంటే వారి భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. పోలీసులు మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, విద్యార్థులు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. తల్లిదండ్రులు సైబర్ మోసగాళ్ల భారిన పడకుండా విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. ఇష్టపడి చదివి విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగరాజు, రవి, అనిల్, స్వప్న, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, సిబ్బంది మోహన్‌దాస్, శ్రీధర్, శ్రీనివాస్, చారి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

జగదేవ్‌పూర్, ఆగస్టు 6 (ప్రభాతవార్త): మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు ఉంటాయని ఎస్ఐ జే.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాల బస్సు నడుపుతున్న డ్రైవర్ పరశురాములుకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 216 ఎంజి వచ్చిందని, అతను బస్సు నడిపే సమయంలో 40 మంది విద్యార్థులు బస్సులో ఉన్నారని తెలిపారు. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేయడంతోపాటు బస్సు సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి విద్యార్థుల, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

శివమయమైన సదాశివపేట

సదాశివపేట, ఆగస్టు 6(ప్రభాతవార్త): పవిత్ర శ్రావణ మాసంలో సాక్షాత్తు శివస్వరూపులైన శ్రీమద్ కాశీ జ్ఞాన సింహాసనాధీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురువులను వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ స్థానిక బసవేశ్వర మందిరంలో అధ్యక్షులు గందిగరాజు దంపతులు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం స్వామి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము శ్రావణమాస పర్యటన సందర్భంగా బసవేశ్వర మందిరం కు రావడం జరుగుతుందని తెలిపారు, ప్రతి మందిరంలో శివుని ముందు నందీశ్వరుడు ఉంటాడు కానీ ఇక్కడ నందీశ్వరుడు ముందు శివుడు ఉన్నారు, ఇలాంటి మందిరము కర్ణాటకలోని భాగ్యవాడిలో ఉన్నదని తెలిపారు, ప్రతి ఒక్కరూ దైవచింతనలో కొనసాగాలని, సమాజము దినదిన అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, కార్యనిర్వహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, జిల్లా యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, చంద్రశేఖర్,సమాజ సభ్యులు రమేష్, రవి, సురేష్, శేఖర్, శేఖర్, రవణప్ప, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింల వీరు కిరణ్ నాగు పృథ్వీరాజ్,, మరియు, జిల్లా మహిళ కారనిర్వాహ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ, శశికళ, శిరీష, పల్లవి, సంధ్యా, రమా, స్వాతి, సావిత్రి, నర్మదా, శిరీష, పల్లవి, లలిత, అర్చన నాగమణి మల్లేశ్వరి మీనా శ్రీదేవి సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో విద్యార్థులకు అవగాహన సదస్సు

చౌటకూరు, ఆగస్టు 6(ప్రభాతవార్త):
చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఖిఇన్నోవేషన్ అండ్ ప్రొటెక్షన్ యువర్ గైడ్ టూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఖి అనే అంశంపై జాతీయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసెర్లు ఈశ్వర్కుమార్, ఎం.ఐశ్వర్యలు ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందుకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారం అందించారు. పెటెంట్లు, కాపీ, ఐపీఆర్ విభిన్న అంశాలు, కొత దనం, ఆవిష్కరణ దశ తదితర కార్యక్రమాల గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.గుగులోత్ నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ ఇం టలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ విభాగం కన్వీనర్ డా.వై రాఘవేందర్రావు, ఇతర కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగన్న ఆశయాలను కొనసాగిద్దాం

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), ఆగస్టు 6, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గం గొప్ప నాయకుడిని కోల్పోయిందని, ప్రజలతో మమేకమైన ఉద్యమనాయకుడు మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సేవలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పేర్కొన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి 5వవర్ధంతి సందర్భంగా చిట్టాపూర్‌లో, దుబ్బాక డబుల్ బెడ్రూమ్ కాలనీలో ఆయన విగ్రహాలకు కుటుంబ సభ్యులతోకలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన రామలింగారెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో దుబ్బాకను ఉద్యమాల ఖిల్లాగా ఆయన నాయకత్వంలో మారిందన్నారు. ఎమ్మెల్యేగా దుబ్బాక నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేశాడని గుర్తు చేశారు. అతనితో 25 ఏళ్లుగా తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. అనారోగ్యంతో ఆయన మన నుంచి దూరమై ఐదు ఏళ్ళు గడిచినా మన వెంటే ఉన్నట్టు అనిపిస్తుందని ఆయన తెలిపారు ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన బాటలో పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుదామని ఆయన పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో రామలింగారెడ్డి కుమారుడు సోలిపేట సతీష్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో పాటు దుబ్బాక నియోజకవర్గంలోని లింగన్న అభిమానులు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

రామలింగారెడ్డివిగ్రాహానికి పూలమాలవేస్తున్న నేతలు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మిరుదొడ్డి, ఆగస్టు 6, ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన తోటి పూర్వ విద్యార్థి చెక్క బిక్షపతి(35) అకాల మరణం చెందడడంతో బాధిత కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. మృతునికి తల్లి, భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. దీంతో 2002లో టెన్త్ పూర్వ విద్యార్థులు బిక్షపతి కుటుంబానికి బుధవారం అండగా నిలిచి మృతుని కుమార్తె దివిష పేరుమీద బాలిక సుకన్య సమృద్ధి యోజన స్కీంలో పోస్టాఫీస్‌లో ఒక లక్ష ఇరువై వేల డిపాజిట్ చేసి బాధిత

ఢిల్లీలో జరిగిన ధర్నాలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

జంతర్ మంతర్ ధర్నాలో కాంగ్రెస్ నేతలు

మనూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన బీసీ పోరుబాట ధర్నాలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గంపల సిద్దారెడ్డి, నాయకులు న్యాయవాది సంగన్న మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బిల్లును కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

అల్లాదుర్గం, ఆగస్టు 6, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలన్న అత్యాశతో యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడి సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు చిన్నారులపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది గాలయ్య, జోగయ్య, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికి బిజెపి పరిపాలన'

పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

చిలిపిచెడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త : చిలిపిచేడ్ మండలం అజ్జమర్రి బూత్ 143 లో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడుతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది. అజ్జమర్రికి 11 సంవత్సరాల్లో కేంద్రం నుంచి సీసీ రోడ్లు శ్మశాన వాటిక, వన నర్సరీ, డంపింగ్ యార్డ్ పీఎం కిసాన్, కొత్త సిసి రోడ్లకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మెదక్ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, అజ్జమర్రి బూత్ అధ్యక్షుడు బాయికాడి అశోక్, చిలిపిచేడ్ మండల అధ్యక్షులు మల్కనీ నగేష్, మండల్ ప్రధానకార్యదర్శి లస్కరి వెంకటేశం, మండల్ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శివశంకర్, ఎస్టి మోర్చా మండల్ అధ్యక్షుడు రమేష్‌నాయక్, నాయకులు ఈశ్వర్, మల్లేశం, సాకలి మహేష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హత్నూర, ఆగస్టు 6 ప్రభాతవార్త : హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని అభిజ్ఞ పాఠశాల వైఖరిని నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను చికెన్, మటన్, తినకూడదని విద్యార్థులను బెదిరిస్తున్నారని, అలాగే అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తూ, తల్లిదండ్రుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ గురుకులంలో సీటు వచ్చి నందువల్ల టిసి కావాలని అడిగితే ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.

సురేష్‌ను పరామర్శించిన కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలో నివాసం ఉంటున్న సురేష్‌ను బుధవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ పరామర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి సురేష్ ఉంటున్న ఇల్లు కూలిపోయిందన తెలుసుకున్న కార్పొరేటర్ పుష్ప సురేష్ నివాసానికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకుని తన వంతుగా ఆర్థిక సహాయం అందించి అండగా మేముంటాం అని భరోసా కల్పించారు. కార్యక్రమంలో రాజేస్, సిఎం మల్లేష్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

చిన్నశంకరంపేట, ఆగస్టు 6,ప్రభాతవార్త: మొక్కలను నాటి సంరక్షించాలని చందాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాడు మండల పరిధి చందాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటాలని, మొక్కలను నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయురాలు తోటవ్వ, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరిలు ఉన్నారు.

మండలంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

చిలిపిచెడ్, ఆగస్టు 6 (ప్రభాతవార్త) : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీంతో చిలిపిచెడ్ మండలంలోని చండూరు గ్రామంలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించరు. ఈ డ్రైవ్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ నిత్యానంద, ఎంపీడీవో ప్రశాంత్ పరిశీలించారు. అంగన్‌వాడీ ప్రభుత్వం పాఠశాలలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో సానిటేషన్ స్ప్రే చేయాలని వారన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతి పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ చేస్తున్న దృశ్యం

వార్డు కార్యాలయంలో జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న సింధూఆదర్శ్‌రెడ్డి

జయశంకర్‌సార్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు తదితరులు



జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నరోత్తం తదితరులు

ప్రొ. జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిఆర్ఓ ఇతర అధికారులు



ప్రొ. జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

ప్రొ. జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న అధికారులు

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

రామచంద్రాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త: భారతీ నగర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ సూర్తి ప్రతీకగా గుర్తింపు పొందిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ సాధనకు జయశంకర్ సార్ చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ఎల్ఐజి కాలనీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, బిఆర్ఎస్ సర్కిల్ యూత్ అధ్యక్షుడు నరసింహ, మహిళా అధ్యక్షురాలు రాణియాదవ్, మైనార్టీ కార్యదర్శి గౌస్, నాయకులు కుతుబుద్దీన్, అబ్బు, జైపాల్, వెంకట్‌రెడ్డి, షాబుద్దీన్, నరేష్, రాకేష్, మహేష్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త: ఆచార్య జయశంకర్ సార్ 91వ జయంతిని బుధవారం బిఆర్ఎస్ నాయకులతోకలిసి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ సాధనకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, నాయకులు నామా రవికిరణ్, పట్టణ మాజీ అధ్యక్షుడు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, తులసిదాస్, మాజీ సర్పంచ్‌లు చిన్నరెడ్డి, ఓంకార్, నాయకులు మోహన్, శ్రీనివాస్, ఫయాజ్, అశోక్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో...

జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త: ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతివేడుకలను బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ సాధనకు జయశంకర్ సార్ చేసిన త్యాగాలను ఈ సందర్భంగా నరోత్తం గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, నాయకులు మాణిక్‌ప్రభుగౌడ్, శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సిఎం విష్ణువర్ధన్‌రెడ్డి, బాల్‌రాజ్, చెంగల్ జైపాల్, పెంటన్న, నర్సింహారెడ్డి, కీరు, కే దినాకర్, బిక్కు రాథోడ్, సంగన్న పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 6 ప్రభాతవార్త : ఆచార్య జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ఓ పద్మజ రాణి మాట్లాడుతూ... ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 6, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించినవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ విజేందర్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, డా.శ్రీహరి, చక్రపాణి, సుధీర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప, అశ్విన్, శంకర్‌గౌడ్, ఎర్రోళ్ల చిన్న, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, అఖిల్, మహిపాల్, నారాయణ యాదవ్, శివ, పరుశురాం ఉన్నారు.

మెదక్ పోలీస్ కార్యాలయంలో...

మెదక్ టౌన్, ఆగస్టు 6, ప్రభతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డియస్పి ప్రసన్న కుమార్, ఇతర అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డియస్పి రంగానాయక్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, శైలందర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిపల్లి పీహెచ్‌సీలో మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్ రెడ్డిపల్లి పిహెచ్‌సి వైద్య సేవలు బేష్

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్ రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త: నర్సాపూర్ రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగంపెంచాలని, సత్ఫలితాలను ఇచ్చే దిశగాప్రత్యేక పారుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నర్సాపూర్ రెడ్డిపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన. పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్, మందుల స్టాక్ వివరాలు, సుదీర్ఘంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ. పురోగతిని పరిశీలించి త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం దశలవారీగా బిల్లు జమ చేస్తారని సొంతింటి కల నెరవేర్చుకోవాలని లబ్ధిదారులకు . పలు సూచనలు చేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి డ్రై డే యాక్టివిటీ పటిష్టంగా అమలు కావాలని నీరు నిలవ ఉండకూడదని, దోమలు లార్వాలు వృద్ధి చెందకూడదని, మలేరియా డెంగ్యూ జిల్లాలో దరిదాపులు కూడా రాకూడదని ప్రజారోగ్యాన్ని రక్షించడంలో నిరంతరం శ్రమించాలన్నారు. నీరు నిల్వ ఉన్న పాత టైర్లు, గోళాలు, ఆయన పరిశీలించి దగ్గరుండి వాటిని కాళీ చేయించారు. క్యూలెక్స్ ఎనాపిల్స్ దోమల వల్ల మలేరియా డెంగ్యూ జ్వరాలు . సోకుతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఎంపీడీవో మధులత ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మపాలు...అమృతతుల్యం : సిడిపివో

నారాయణఖేడ్, ఆగస్టు 6 ప్రభాతవార్త :

అమ్మపాలు అమృతతుల్యమని నారాయణఖేడ్ సీడీపీఓ సుజాత అన్నారు. నారాయణఖేడ్ తల్లిపాల వారోత్సవాల్లో జంట గ్రామమైన మంగళ్ పేటలో బుధవారం నాలుగవ అంగన్వాడి సెంటర్‌లో తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ప్రాజెక్టు సీడీపీఓ సుజాత మాట్లాడుతూ తల్లిపాలు తప్ప డబ్బా పాలు పట్టించొద్దని సిడిపిఓ వారికి ఉద్దేశించి చెప్పడం జరిగింది. పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. అందులో వ్యాధి నిరోధక శక్తి తట్టుకునే శక్తి వస్తుందన్నారు. అమ్మ పాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అని అంగన్వాడి టీచర్లకు తెలిపారు. గంటలోపు పిల్లలకు ముర్రుపాలు తాగిస్తే అందులో వ్యాధి నిరోశక్తి ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏసి డిపిఓ సుశీల సూపర్వైజర్ జమున, అంగన్వాడి టీచర్స్ రోజా, విమల, అనురాధ, విజయలక్ష్మి, అనిత, జగదేవి, స్వరూప, నాగేశ్వరి, బసంతి, యశోద, అంబిక, రాధమ్మ, నారాయణఖేడ్ లోని ఆయా ఆయా సెంటర్లోని ఆయమ్మలు పాల్గొన్నారు.

బిసి కాలనీలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఆర్‌డీవో, తహసీల్దార్

పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం తగదు : ఆర్డీవో

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 6, ప్రభాతవార్త : వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో పారిశుధ్య పనుల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామాయంపేట మున్సిపల్ పట్టణంలో జరుగుతున్న 12 వార్డులలో నాలుగు రోజులు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా బుధవారం నాడు 4వ వార్డు పరిధిలోని బీసీ కాలనీలో తహసిల్దార్ రజనీకుమారి, మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్‌లతో కలసి వార్డులో పర్యటిస్తూ, మురికి కాలువల శుభ్రత, మిషన్ భగీరథ రోజువారి నీటిసరఫరా, విద్యుత్ దీపాల నిర్వహణ, దోమల నివారణకై ఫాగింగ్, చేపడుతున్న చర్యల పైన మరియు పచ్చదనం పరిశుభ్రత పైన అధికారుల చేపడుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఎట్టి పరిస్థితులలో కూడా పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహించకుండా పనులు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. లార్వా ఉత్పత్తిని నివారించడానికి పొదలను తొలగించాలని మరియు కాలువలలో అడ్డంకులు తొలగించాలని సూచించారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో పీఓటీ, మరియు సాదాబైనామా ఫైళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పోచమ్మల శంకర్, వార్డు అధికారిణి శిరీషతో పాటు పలువురు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

పెద్దశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త : పెద్ద శంకరంపేట మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా సాంబయ్య గారి నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పట్టణం లోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల అధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఎస్. నర్సింలు.. సెక్రటరీగా జి. మోహన్ కోశాధికారిగా పి. దశరథ్ అసోసియేటెడ్ అధ్యక్షులుగా జి వెంకటరమణ వైస్ ప్రెసిడెంట్ లు గా అంజయ్య సుశీల జాయింట్ సెక్రటరీగా నారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా స్వరూప పబ్లిక్ సెక్రెటరీగా పురుషోత్తంలను ఎన్నుకున్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

పుట్టిన చిన్నారికి తల్లి పాలే అమృతం

అల్లాదుర్గం, ఆగస్టు 6, ప్రభాతవార్త: పుట్టిన చిన్నారికి తల్లిపాలు పట్టడం చిన్నారికి అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. బుధవారం గడిపెద్దాపూర్‌లో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లా డుతూ బిడ్డ పుట్టగానే అరగంటలోపు తల్లిపాలు(ముర్రుపాలు) తాపాలని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి మెండుగా ఉంటుందన్నారు. బిడ్డకు తల్లి పాలు తాపితే తల్లికి రొమ్ము క్యాన్సర్ సోకకుండా ఉంటుందన్నారు. ఆరునెలల వరకు బిడ్డకు తల్లిపాలు పట్టించాక అనుబంధ పోషకాహారం తినిపించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎం.రాములు, ఆరోగ్య శాఖ పర్యవేక్షకులు, ఏడబ్ల్యుటిఎస్,ఎఎన్ఎంలు,ఆశావర్కర్లు,అంగన్‌వాడిటీచర్లు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

హత్నూర, ఆగస్టు 6, ప్రభాతవార్త: హత్నూర మండలం తుర్కలఖానాపూర్ పరిధిలోని రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ ఆఫ్ పాలిటెక్నిక్‌లో 3 సంవత్సరాల డిప్లొమా చేయాలనుకునే అభ్యర్థులు 2025-26 కోసం స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రఘు ఒక ప్రకటన లో తెలిపారు. వివరాలకు 9505504219, 9010615215 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.. సిఎస్ఇ,ఇసిఇ, ఇఇఇ, ఎంఇసి కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

పార్ట్‌టైం లెక్చరర్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

హత్నూర ఆగస్టు 6, ప్రభాతవార్త : హత్నూరలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్‌లో పార్ట్‌టైం ప్రాతిపదికన పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ లెక్చరర్ కెమిస్ట్రీ రెండు పోస్టులు, జూనియర్ లెక్చరర్ ఫిజిక్స్ ఒక పోస్టు, జూనియర్ లెక్చరర్ బాటని ఒక పోస్టు, జూనియర్ లెక్చరర్ ఇంగ్లీష్ ఒక పోస్ట్ మొత్తం ఐదు ఖాళీలకు సంబంధిత సబ్జెక్టులో పీజీ చదివి ఉన్న అభ్యర్థుల దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 6,7 తేదీలలో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో డెమో క్లాసులు ఇవ్వవలసి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9849268240,8106016168 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

తల్లిపాలే బిడ్డకు అమృత ఆహారం

నాగల్‌గిద్ద, ఆగస్టు 6, ప్రభాతవార్త: తల్లిపాలే బిడ్డకు అమృతంలా పని చేస్తాయని మండల క్లస్టర్ సూపర్‌వైజర్ ప్రశాంతి, పిహెచ్‌సి డాక్టర్ జువేరియా బేగం, డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని శేరిదామర్‌గిద్దలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవానికి 23 గ్రామాల అంగన్‌వాడి టీచర్లు, బాలింతలు, గర్భిణీలు పాల్గొనగా తల్లిపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు అరగంటలో తల్లిపాలను (ముర్రుపాలను) తాపాలని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలనే తాపాలని, ఆరు నెలల తరువాత అనుబంధ పోషకాహారం అందించాలన్నారు. ప్రతి నెల బిడ్డను అంగన్‌వాడి కేంద్రంలో బరువులను, ఎత్తులను చూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడి టీచర్లు జ్యోతి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడి ఆయలు ద్రౌపతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

చిలిపిచెడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఏవో రాజశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. చిలిపిచేడ్ మండలం గంగారం శివారులో ఆయిల్పాఆమ్ మొక్కలు నాటేందుకు రైతులకు అవగాహన కల్పించారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుంది అన్నారు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలుకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఆయిల్‌పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100శాతం సబ్సిడీ కాగా బీసీలకు 90శాతం ఇతరులకు 80శాతం రాయితీలభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గంగారం గ్రామం రైతు శ్రీనివాస్ రెడ్డితో 5 ఎకరాల 30 గంటలకు ఆయిల్ పామ్ సాగుకి ఆన్లైన్ ద్వారా డిడికట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో రాజశేఖర్, ఏఈవోలు కృష్ణవేణి,అనిత, లీవ్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ మోనిక పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

చిలిపిచెడ్, ఆగస్ట్ 6(ప్రభాతవార్త) : పేద ప్రజలకు ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబాన్ని ఆదుకునేందుకే సీఎంఆర్ఎఫ్ పథకాన్ని చేపట్టిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. చిలిపిచేడ్ మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామానికి చెందిన మేకల రవికు సీఎంఆర్ఎఫ్ 14వేలు, మేకల శీనుకు 60వేల రూపాయల చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ము